# మరీచిక

ఇంత ప్రొద్దున్నే ఎవరు పిలుస్తున్నారా అని డాక్టర్ మోహన్ ఆశ్చర్యంగా, బద్ధకంగా ఆవలిస్తూ, చిటికలు వేస్తూ కళ్లు తెరిచాడు. కాలివేళ్లతో కప్పుకున్న రగ్గు క్రిందికి లాగుతూ, తూర్పువైపు కిటికీ తెరిచాడు. నగరమంతా మసక చీకటి దుప్పటిలో ముఖం దాచుకుని బద్ధకం తీర్చుకుంటోంది. ఉదయాకాశంలో తొంగిచూసే కాంతి రేఖలలో మంచుకి తడిసిన ఆకుల గుబుర్లన్నీ అద్దాలమేడలలాగా మెరుస్తున్నయ్.

కాలింగ్ బెల్ [illegible] సేపటినుంచి ఒక్క వరసన మా[illegible] సమాధానం లేని సుదీర్ఘ ప్రశ్నార్థకంగా సాగుతూ మోగుతోంది.

ఇంకా నౌకర్లెవరూ పనికి రాలేదు. తన ఆసుపత్రి తొమ్మిదింటికి కాని తెరవరని అందరికీ తెలుసు. ఇన్నేళ్ళ అనుభవంలోనూ ఇంత పెందలకడవచ్చి తనికి నిద్రాభంగం చేసినవాళ్లు ఒక్కరూ లేరు. తను మానసిక వ్యాధుల చికిత్సలో విదేశాలకికూడా వెళ్లి విశేషమైన కృషిచేసి విశిష్టమైన నైపుణ్యం సంపాదించివచ్చాడు. తన దగ్గరికి వచ్చే రోగులకి నిమిషాలలో ముంచుకుపోయే ప్రమాదం ఏమీ వుండదు. అందువల్ల అర్ధరాత్రివేళ తెల్లవారుజామునా వేళకాని వేళల్లో వచ్చి పీక్కుతినే రోగులతో అతనికి పరిచయం లేదు. కనకనే మరీ ఆశ్చర్యంగావుంది. బ్రష్‌మీద పేస్టు వేసుకుని, బరువుగా అడుగులు వేసుకుంటూ వెళ్లి తలుపుతీశాడు. తన కళ్లని తను నమ్మలేకపోయాడు. చూస్తున్నది స్వప్నమో సత్యమో తెలుసుకోలేక తికమక పడ్డాడు. తీయనికలల పాలపుంతలలోంచి కాలుజారి మెలకువ పొలిమేరలలోకి పొరబాటునవచ్చి నిలిచిన లావణ్యరాసియేమో అని ఆశ్చర్యంతో రెప్ప వాల్చలేకపోయాడు.

పెదవులమీద ఒయ్యారంచిందే చిరునవ్వు కొలుకుతో పదునెక్కిన ముగ్ధ చూపులు. చేతిలో ప్లాస్టిక్ సంచీ, కాళ్లకి ఎత్తుమడమల ముఖమల్ జోళ్లు, మెళ్లో పచ్చటి శరీరకాంతితో సరసాలాడుతున్న నల్లటి పూసలదండ, కుడిచేతికి చిన్న గడియారం. ఆ సుకుమార శరీరపు సోయగంలో కలిసి కరిగిపోతున్న సాలీడు దారాలని వెక్కిరించేటంత నాజూకైన తెల్ల సిల్కు చీర, దానితో దోబూచులాడుతూ ఆకుపచ్చ వెల్వెట్ చోళీ!

డాక్టర్ మోహన్‌రావు ముఖంలో పొడగట్టిన ఆశ్చర్యాన్ని దిగ్భ్రమనీ ఒక్క నవ్వుతో చెరగొడుతూ "ఇంతపొద్దున్నే వచ్చి నిద్రాభంగం చేసినందుకు మన్నించాలి" అని కళ్ల కొనలలోంచి వాలుగా చూసింది.

"మరేం ఫరవాలేదు లోపలికి రండి." అని మోహన్రావు ఆహ్వానించాడు.

అతని వెనకాలే నడిచివచ్చి డ్రాయింగ్ రూమ్‌లో సోఫాలో కూచుని వచ్చిన పని మరిచిపోయినదానికి మల్లే గోడల నున్న బొమ్మలూ, కేలండర్లూ పరిశీలిస్తున్నది. ముఖం కడుక్కోటం పూర్తిచేసి చింపిరవంపిరగా రేగిన క్రాపు సరిగా దువ్వుకుని సోఫాలో ఎదురుగా కూచున్నాడు డాక్టర్. కాఫీకోసం ఎదురుచూస్తూ ప్రసంగం అందుకున్నాడు.

"నన్ను మీరెప్పుడూ చూసివుండరు. కాని నేనుమాత్రం మిమ్మల్ని గురించి చాలా విన్నాను" అందామె. ఏమని బదులు చెప్పాలో తోచక నవ్వి ఊరుకున్నాడు.

"మానసిక వ్యాధులను కుదర్చటంలో మీకు మీరేసాటి అని ఎందరో అనుకోగా విన్నాను సుమండీ".

లోపల అమ్మయ్య అనుకున్నాడు మోహన్. ఇంతేకదా ఇంకేం విన్నదో అని భయం వేసింది మొదట.

"మీ వాళ్లెవరైనా మనోవ్యాధితో బాధపడుతున్నారాయేమిటి?" అని కుశలప్రశ్న వేశాడు డాక్టర్. తన ప్రజ్ఞని గురించిన ప్రశంసకి గుబ్బం ఎక్కినంత పని అయింది.

"ఎవరో అయితే ఇంత శ్రమపెడతానా మిమ్మల్ని? ఇంత పొద్దున్నే మునిగిపోయి నట్లు వచ్చి నిద్రమంచంమీదినుంచి లేవకొడతానా చెప్పండి?" అని కళ్లు తిప్పుకు మురిపించింది. మాటల్లో తేనెల సోనలు.

"మీకు దగ్గరవాళ్ళయి వుంటారనుకుంటాను. నిజమేనా? జబ్బు లక్షణాలేమిటి?"

"అవునవును సరిగ్గా ఊహించారు. అందుకే ఇతరుల మనస్సులని తెరిచిన పుస్తకాలలాగా చదివెయ్యగలరని అంతా అంటారు. మావారి విషయం సంప్రదించటానికే వచ్చాను".

"మీ వారి పేరు?"

"షా ఫూల్‌చంద్ ముఫత్‌లాల్; పెద్ద వజ్రాల వ్యాపారి. మీరు వినేవుంటారు".

"అల్లాగంటారేం? వారిపేరు విననివారెవరుంటారు? చాలా యేళ్లు మునిసిపల్ చైర్మన్‌గా ఉన్నారు".

"అవునట. అప్పటికి వారిని నే నెరుగను లెండి. ఇటీవలే మా వివాహం జరిగింది బొంబాయిలో..."

"ఓ! అల్లాగా. మరి సేఠ్ గారికి సుస్తీయేమిటి?" అన్నాడు డాక్టర్. ముఫత్‌లాల్ సేఠ్‌మీద పట్టలేని అసూయ కలిగింది. నడివయస్సు దాటికూడా ఇంత సుందరాంగిని ఎల్లా సంపాదించగలిగాడో! డబ్బుతో కొనలేని వస్తువంటూ లోకంలో లేదా అనిపించింది.

"సేఠ్ గారికి లేని సుస్తీ ఏమిటని అడిగితే జవాబు తేలికవుతుంది. ఈమధ్య ఆయనకు గొప్ప మానసికవ్యాధి ఒకటి పట్టుకుంది. అస్తమానమూ అదే ఆలోచన. అందరూ తనకు బాకీవున్నారంటాడు. పుస్తకాల నిండా ఏవేవో పేర్లురాసి వీళ్లు వెయ్యి, వీళ్లు నాలుగువేలు, ఇంకొళ్లు పదివేలు ఇవ్వాల్సి ఉన్నారని కాకుల లెక్కలు తయారు చేస్తాడు. మెడమీద తలకాయవున్న ప్రతివాడు తనదగ్గిర దంచివస్తువో, బంగారపు గొలుసో రాళ్ళ ఉంగరమో కొని


కాశ్మీర్ శాలువ రు. 2/8-



96" × 54" సైజు ధర రు. 2/8- పోస్టేజీ రు. 1/2. సరకు పరిమితంగా ఉన్నవి. నేడే వ్రాయండి.

GENERAL SUPPLY CO,
P. B. 1360, (A. P. M.) Delhi.

డబ్బు ఇవ్వలేదంటాడు. నిజమే నేమో నని ఆరాతీస్తే అవతలివాళ్లు "రామ రామ! ఏమీ ఎరగం!" అంటున్నారు. ఈయన మాటలు నమ్మకపోతే ఈయనకి కోపం. నిజమని నమ్మి అవతల వాళ్లని అడగబోతే వాళ్లకి కోపం. మధ్యన నేను నలిగిపోతున్నాను. నాకు దిక్కు తెలియటం లేదు. ఆయన జబ్బు కుదిర్చి నన్ను రక్షించాలి. ఫీజు విషయం, సంకోచించకండి డాక్టరుగారు! మీరు ఎన్ని వేలడిగినా సరే. జబ్బు కుదరాలి కాని డబ్బుకి కొదవ లేదు..." అని నిట్టూర్చింది; చేతి రుమాలుతో కళ్లు తుడుచుకుంటూ ఆ రుమాలుతోపాటు మల్లెపూల పరిమళం రెక్కలు విప్పుకుని గది అంతా ఎగిరింది.

"అంతా తనకి బాకీపడ్డట్లు ఊహించుకుంటారన్న మాట సేర్ గారు. ఇదొక భ్రాంతి. అది తొలగిపోతేగాని మనశ్శాంతి దొరకదు. సరే ఇవాళ వారిని ఇక్కడికి కొకసారి తీసుకు రాగలరా? కొన్ని ప్రశ్నలు వేసి పరిశీలన చేసి చికిత్స ప్రారంభిద్దాం."

"అయితే శలవు డాక్టరుగారూ! మీ మేలు ఎన్నటికీ మరిచిపోలేను. సాయంకాలం మూడూ నాలుగూ మధ్య వస్తాం. మీరు తీరుబాటుగా వుంటారా?"

"మీ కోసం ఎదురుచూస్తూ వుంటాను. ఇంతకీ మీ పేరేమిటో చెప్పారు కారు!..."

"మిసెస్ శంపాలతా ముఫత్‌లాల్! శలవా మరి?" అని చేతులెత్తి నమస్కారం చేసి ఇంకో ఒయ్యారపు చిరునవ్వుతో గది నంతటినీ వెలిగించి వెళ్ళిపోయింది.

మనిషికి తగినపేరు! నిజంగా మెరుపుతీగె! మబ్బుల్లో వొంకెలు తిరుగుతూ తాచుపాములాగా దూసుకుపోయే మెరుపుతీగె!

హృదయ కుసుమపు మృదుదళాలని మధురంగా కదిలించే వింతరంగుల సీతాకోక చిలుక!

మూడు ఎప్పుడవుతుందా అని మోహన్ రావు వెయ్యికళ్ళతో వేచి కాచుకున్నాడు.

స్థాపితము: 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు,
తెలుపు మచ్చలు వగైరా
లకు చికిత్సా నిపుణులు.
శీట్లాగు, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిష్టర్డు)
గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా
(వయా) తణుకు.

## 2

"ఈ నెక్‌లెస్ ఖరీదెంత సేఠ్‌జీ?" అని ఆ యువతి నాజూకైన వేళ్ళతో ఆ ప్యాయంగా నిమురుతూ, మెరిసే రాళ్లని కలిపే బంగారపు పనితనాన్ని మెచ్చుకుంటూ అడిగింది.

సేఠ్ ముఫత్ లాల్ టోపీ సవరించుకుంటూ సిల్కు లాల్చీ లోంచి తొంగిచూస్తున్న లంబోదరాన్ని నిమురుకుంటూ "మీకు నచ్చిందా? పసంద్ చేస్తే ధరదేముంది. పది ఇటో అటో!" అన్నాడు. తన యౌవనం అప్పుడే అంతరించిపోయి జీవితంలో శిశిరం తొంగిచూస్తున్నందుకు పుట్టెడు దిగులు వేస్తోంది. ఇటువంటి జవానీలని చూసినప్పుడు గతకాలపు రసికత్వమూ, లాలసా ముఫత్ లాల్ మనస్సులో తలఎత్తి బాధపెడతయ్. మీసాలమీద తెల్లవెంట్రుక! ఛ్ఛ...

"ఇంతమంచి ఆభరణాలు మీరు ఎక్కడ తయారుచేస్తారు సేఠ్‌జీ! మీ దగ్గర దొరికిన మా దిరి రాళ్ళు, రవ్వలూ, వజ్రాలు ఇంకెక్కడా దొరకవని అంతా అనుకుంటూ వుంటారు!" అని నెక్‌లెస్‌ని కేసులో పెట్టి మూసివేసింది.

అసలు పళ్ల స్థానంలో నిక్కిన బంగారపు పళ్లు ఒక్కసారి మెరిసేట్లు నవ్వి "భాయ్! దో కప్ గరమ్ చా లావో!" అని కేక వేశాడు.

"నేను చా తాగను సేఠ్‌జీ!"

"కాఫీ తెప్పిస్తాను మేడమ్!"

"ఇప్పటికే చాలా డోసులయినయ్. వద్దు. థాంక్స్."

"కూల్ డ్రింక్స్ తెప్పిస్తాను పుచ్చుకోరూ!"

"అమ్మో! ఇంత చలికాలంలో కూల్ డ్రింక్సా? ఏమీ వద్దులెండి. మీ షాపులో నిలబడి ఈ తళతళ మెరిసే హారాలకేసి చూస్తుంటే లోకమే మరిచిపోవాలనిపిస్తుంది...నక్షత్ర మండలంలో నిలబడ్డట్టుగా వుంది"...

"హహ్హ హ్హ" అని ముఫత్ లాల్ ఎదురుగుండా వున్న నిలువెత్తు అద్దంలో నీడ చూసుకుంటూ తొంగిచూసే తెల్ల వెంట్రుకల్ని టోపీలోకి తోస్తున్నాడు.

"సేఠ్‌జీ! చెప్పండి, దీని ధర ఎంతో?" అని గోముగా అడిగింది ఆమె తల విలాసంగా తిప్పుతూ.

"మీరు అడుగుతున్నారుగనుక పదిహేను వేలకు. దమ్మిడీ తక్కువ లేదు. ఇంకెవరైనా అయితే ఖచ్చితంగా పదిహేడు వేలు చెప్పేవాణ్ని!" అని ఆమె ముఖంకేసి చూశాడు.

### ప్రతిభ

చదువుకున్న భార్యలున్న శోభనాద్రులిద్దరు కలుసుకొన్నారు.

"మా సరూకి తెలియనిది లేదోయ్. ఏవిషయంమీదనైనా సరే అలా అనర్గళంగా మాట్లాడేస్తుంది" అన్నాడొకాయన.

"మా ఆవిడకి ఏదో ఒక విషయం ఉండాలన్న పట్టింపు ఏంలేదు తెలుసా?" అన్నాడు రెండో ఆయన.

"ఓస్! ఇంతేనా? పాతిక వేలదాకా వుంటుందనుకున్నాను సుమా!" అంటూ పెట్టె తెరిచి ఇంకోసారి నెక్‌లెస్ కేసి తనివితీరా చూసింది.

ఇంకో వెయ్యి ఎక్కువ చెప్పకపోయానే అని లోపల నాలుక కొరుక్కున్నాడు సేఠ్ ముఫత్ లాల్. కాని అటువంటి అందాల రాశి తన దుకాణంలోకి అడుగుపెట్టి అంతసేపు తన లావణ్యకాంతులతో నింపివేసినందుకు ఆపాటి త్యాగం చెయ్యకపోతే ఎల్లాగా అని అతని అణగారే రసికత్వం మందలించింది.

"తీసుకువెళ్లి వారికి చూపించి ఒప్పిస్తాను. మధ్యాహ్నం మూడున్నరకి వచ్చి మీ పైకం తీసుకుపోవచ్చు. ఏం సేఠ్ జీ! నా మీద నమ్మకం లేదా? పోనీ మీ కుర్రవాడి నెవరినైనా వెంట పంపండి"

"ఎంత మాట! మీ మీద అపనమ్మకమా! పోనీ వారు కూడా ఇక్కడికే వచ్చి చూసుకుంటే బాగుండదూ?" అన్నాడు వ్యాపార సరళిలో. ఇచ్చే ధైర్యమూ లేదు, ఇవ్వకుండా వుండే నిబ్బరమూ లేదు.

"వారికి క్షణం తీరిక లేదు. నన్ను వెళ్ళి సెలక్టు చేసి తెచ్చుకోమన్నారు. డబ్బు విషయం ఏం అనుమానం వద్దు. మీకు నమ్మకం లేకపోతే వద్దు లెండి. హీరాచంద్ షాపుకి వెళ్తాను. అసలు ఎప్పుడూ అక్కడే కొంటాం. కొత్త మోడల్సున్నయ్యేమోనని ఇక్కడికొచ్చాను..."

"మాఫ్, కీజియే! తీసుకోండి. మీ దగ్గిర డబ్బు ఎక్కడికి పోతుంది? బాంక్‌లో వున్నట్టే. మూడింటికి మేమే వస్తాంలెండి. అమానత్ రాసుకుంటాం. మీ పేరు?" అని అడిగాడు ముఫత్ లాల్.

ఆ నెక్ లెస్ పెట్టెని చేతిసంచిలో సర్దుకొంటూ "మిసెస్ సౌదామినీ మోహన్ రావ్" అని కొంటె చిరునవ్వుని పెదవుల్లో మెరిపించి, సేఠ్ జీ గుండెల్లో గెంతుతున్న అనుమానాలని ఒక వాలుచూపుతో కట్టేసి గడప దాటి వెళ్ళిపోయింది.

గల్లా పెట్టె ముందు కూచున్న సేఠ్ జీ ప్రాణంలో మాధుర్యం ఒకవంకా, అనుమానం ఒకవంకా సాగరమథనం సాగించినయ్. ఇంత నమ్మకమా? బుద్ధి గడ్డితిని పోయిందా? అయినా అంతపేరు మోసిన డాక్టరు, నెలకి వేలకివేలు సంపాయించే డాక్టరు తనని మోసం చేస్తాడా? ఎప్పుడు మూడుకొడుతుందా అని వెయ్యికళ్ళతో గడియారంకేసి చూస్తూ, బూరుగుదూదిదిండు మీద కూచున్నా తుమ్మముళ్ళమీదే కూచున్నట్లు జపంచేస్తున్నాడు ముఫత్ లాల్. కాలం గొంగళిపురుగులాగా పాకుతోంది.

3

సరిగ్గా మూడుంబావు అయింది. పది హేను వేలకి బిల్లురాసుకుని సేఠ్ ముఫత్ లాల్ డాక్టర్ మోహన్ రావు ఆసుపత్రికి వచ్చాడు.

"రండి ఒక్కరే వచ్చారా?" అని నిరుత్సాహంతో అడిగాడు డాక్టరు. కంపాలత దర్శనం కాకపోయేసరికి గుండెజారిపోయింది.

"ప్రశ్న అర్థంకాక బిల్లు జేబులోంచి తీసి పదిహేను వేలు మాత్రమే!" అన్నాడు ముఫత్ లాల్.

"బాకీ పెట్టావా ఎసరుకి నీభార్య చెప్పినట్లుగా నీ కిదొక జబ్బుకింద తయారయింది లాగుంది. నిన్ను నెలరోజులపాటు నర్సింగ్ హోమ్‌లో అట్టేపెట్టి పరిశీలించాలి."

"ఇదేమిటండోయ్! డాక్టరుగారు! నాకు జబ్బేమిటి? నా భార్య వచ్చి మీకు చెప్పడమేమిటి? నా భార్య చనిపోయి ఇరవైయేళ్ళయిందిగా! బిల్లుతాలూకు పైకం ఇప్పించండి ఇష్టంలేకపోతే నా నెక్ లెస్ వాపసు చెయ్యండి వెళ్ళిపోతానునాకే మేజబ్బు లేదు"

"నెక్ లెస్ ఏమిటి? ఎవరు కొన్నారు? నేను మీ షాపుమొహం ఎరుగుదు నా!' అన్నాడు డాక్టరు నివ్వెరబోయి.

"మీ భార్య వచ్చి పొద్దున మాషాపులో తీసుకువచ్చారు. పదిహేను వేలకి బేరం ఫైసలుచేశారు. మూడున్నరకి వస్తే పైకం ఇప్పిస్తామన్నారుగా"

"అదేమిటి సేఠ్ జీ! మీరు పొరబడుతున్నారు. నాభార్య మీషాపుకి రావటమేమిటి? నాకింకా పెళ్ళికాలేదు. నేను బ్రహ్మచారిని!" అని డాక్టరు అనేసరికి కుర్చీలో కూచున్న ముఫత్ లాల్ నోరు వెళ్ళబెట్టి కొయ్యబారిపోయాడు.


నెక్ లెస్ అదృశ్యమైపోయింది. ఇంత లాఘవంగా దాన్ని హరించిన ఆ సుందరి ఎవరో ఇప్పటిదాకా అంతుచిక్కలేదు.

"అయితే కంపాలతా ముఫత్ లాల్ మీ భార్య కాదన్నమాట!"

"రామ రామ, మరి సౌదామినీ మోహన్ రావు తను భార్య కాదన్నమాట!"

"ఊఁ కానీ"

ఇద్దరికళ్ళనీ జిగేలుమనిపించి ఇద్దరికీ టోపీ వేసి మటుమాయమైన ఆ మెరుపుతీగ ఎవరో ఏమయిందో ఇంతవరకూ ఎవరూ కనుక్కోలేకపోయారు. [ఒక ఆంగ్లకథ ఆధారంగా]


తల్లిపాల ఆహారం
విలువ
తల్లికి తెలుసును!

అందమైన బిడ్డ—అదృష్టంకలిగిన బిడ్డగూడా! ఎందుకంటె తన తల్లి దూరదృష్టితో బిడ్డ జీవితం ప్రారంభమైనది

బిడ్డ జన్మించినప్పుడు అతనికి పాలు సమృద్ధిగా నిండాలని తల్లి గర్భందాల్చినప్పుడే రుచికరమైన 'ఓవల్‌టిన్' అలవాటు చేసుకొన్నది అందువల్లనే బిడ్డ అంత బాగా ఎదిగాడు— కారణం, అతని ఆహారం తల్లిపాలే!

'ఓవల్‌టిన్'లో, పండిన బార్లీ మాల్టుసారం శుద్ధమైన ఆవు మీగడ పాలు, ప్రత్యేకంగా తయారైన కోకో, సహజ సిద్ధమైన తాజ్వేటు. విటమినులు చేరి వున్నవి దానిలో ఇంకను బి డి విటమినులు చేర్చబడినవి

'ఓవల్‌టిన్'తో సమానమైనది లేదు ప్రతి బిడ్డ తల్లికి అది అత్యావశ్యకమైనది!




ఓవల్‌టిన్

తల్లికి, బిడ్డకు ప్రయోజనకారి

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్స్ ట్రేడింగు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

'ఓవల్‌టిన్' అమెచూర్ కార్యక్రమం సిలోన్ రేడియోలో శనివారాలు రా 8 నుండి 8-30 గంటల వరకు వినండి. (హింది-41.72 మీటర్లు)

IV. 441